## జాతీయ స్థాయి పోటీలకు ఎంపిక

ఆసిఫాబాద్ అంబేద్కర్‌చౌక్, నవంబ ర్ 28: తమిళనాడులోని అళ్లప్ప యూని వర్సిటీలో ఈ నెల 22న నిర్వహించిన కబడ్డీ పోటీల్లో ఆసిఫాబాద్ లోని టీటీడీడ బ్ల్యూఆర్డీసీ కళాశాల విద్యార్థిని సోం బాయి కాకతీయ యూనివర్సిటీ తరఫున పోటీల్లో పాల్గొని సత్తాచాటినట్లు కళాశాల ప్రిన్సిపాల్ దివ్యరాణి తెలిపారు. పీడీ హరిక, సోం బాయిని ఆమె అభినందించారు.

నమస్తే తెలంగాణ CLASSIFIED
WANTED
jobs Apply Now!
★ రామకృష్ణ గ్రూప్ (AP, న్యూఢిల్లీ No.1) శ్రీమంతుల ఇండ్లలో వృద్ధుల/పేషెంట్ల సేవకు ఇంటి/వంట పని, బేబీకేర్ కొరకు M/F వర్కర్లు 12/24 గంటల డ్యూటీ కొరకు కావలెను. ఏజెంట్లకు 5 వేలు కమీషన్. వృద్ధుల/పేషెంట్ల సేవకు వర్కర్లను 24x7 మీ ఇంటి పంపగలము. 9281452762, 9515108830.
NT-314461

CHANGE OF NAME
I, AKBAR ALI (Old Name) S/o ISAQ, Age:42 Yrs, Occ: Govt. Employee R/o. H.No.4-7-259, Vidya Nagar, New RTC Bus Depo, Adilabad Town. is hereby Declare That I shall be called as MD.AKBAR ALI hence Declared.

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

Classified Ads
మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన
నమస్తే తెలంగాణ
క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం
4 లైన్ల ప్రకటన కేవలం
200/- మాత్రమే
ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి
50/- మాత్రమే
3+1 స్కీం కలదు
ప్రకటనల విభాగం...
GST 5% వర్తించును
మంచిర్యాల: 91827 77676, ఆసిఫాబాద్: 91827 77679
నిర్మల్: 91827 77671, 91827 77677

# పూర్తి సంసిద్ధంగా ఉండండి

- అధికారులకు కేంద్ర ఎన్నికల సంఘం డిప్యూటీ కమిషనర్ నితేశ్ కుమార్ ఆదేశం
- ఢిల్లీ నుంచి వీడియోకాన్ఫరెన్స్

ఆసిఫాబాద్,నవంబర్ 28: జిల్లాలో ఈ నెల 30వ తేదీన జరిగిన పోలింగ్ కోసం సంసిద్ధంగా ఉండాలని కేంద్ర ఎన్నికల డిప్యూటీ కమిషనర్ నితేశ్ కుమార్ వ్యాస్ అన్నారు. మంగళవారం ఢిల్లీ నుంచి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఎన్నికల అధికారులు, పోలీసు అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియమావళిని ఖచ్చితంగా పాటించాలని సూచించారు. ప్రశాంత వాతావరణంలో పోలింగ్ పూర్తయ్యేలా చూడాలని ఆదేశించారు. జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ నుంచి వీసీలో జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ బొర్కడే హేమంత్ సహదేవరావు, ఎస్పీ సురేశ్ కుమార్‌తో కలిసి హాజరయ్యారు. కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని రెండు నియోజకవర్గాల్లో ఎన్నికలకు పూర్తి ఏర్పాట్లు చేశామన్నారు. మూడో విడుత ర్యాండమైజేషన్ పూర్తి చేసినట్లు చెప్పారు. తీసుకున్న పూర్తి చర్యలను వివరించారు.

### రాజకీయ పార్టీలు సహకరించాలి: కలెక్టర్

ఎన్నికలు సజావుగా సాగేందుకు రాజకీయ పార్టీలు, అభ్యర్థులు సహకరించాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ బొర్కడే హేమంత్ సహదేవరావు కోరారు. జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ భవన సమావేశ మందిరంలో మంగళవారం రాజకీయ పార్టీల ప్రతినిధులతో ఎన్నికల నిర్వహణపై ప్రత్యేక సమావేశం నిర్వహించారు. పార్టీలు ఎన్నికల ప్రవర్తనా నియమావళిని కచ్చితంగా పాటించాలని, ఓటర్లను ప్రలోభాలకు గురి చేయకూడదని తెలిపారు. రోజున ఎన్నికల అధికారులకు సహకరించాలని తెలిపారు.


మాట్లాడుతున్న కలెక్టర్, ఎస్పీ

### మూడో ర్యాండమైజేషన్ పూర్తి

ఎన్నికల నేపథ్యంలో జిల్లాలో పోలింగ్ సిబ్బంది మూడో ర్యాండమైజేషన్ ప్రక్రియ పూర్తి చేసినట్లు జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ బొర్కడే హేమంత్ సహదేవరావు తెలిపారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ భవన సమావేశ మందిరంలో ఎన్నికల సాధారణ పరిశీలకులు రాహుల్ మహివాల్, పోలీసు పరిశీలకులు డీకే దరి తో కలిసి పోలింగ్ సిబ్బంది 3వ ర్యాండమైజేషన్ నిర్వహించారు. కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని 001-సిర్పూర్ నియోజకవర్గంలో 294, 005-ఆసిఫాబాద్ నియోజకవర్గంలో 305 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు చెప్పారు. ఇప్పటికే సిబ్బంది కేటాయింపు పూర్తయిందని తెలిపారు. ఎన్నికల విభాగం అధికారులు, సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

### ఎన్నికలకు పకడ్బందీ ఏర్పాట్లు

అసెంబ్లీ ఎన్నికలకు పకడ్బందీ ఏర్పాట్లు చేసినట్లు కలెక్టర్ హేమంత్ సహదేవరావు తెలిపారు. మంగళవారం కలెక్టరేట్‌లో విలేకర్లతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఎస్పీ సురేశ్ కుమార్‌తో కలిసి వివరాలు వెల్లడించారు. జిల్లాలోని రెండు అసెంబ్లీ సెగ్మెంట్లలో 599 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశామని, ఆసిఫాబాద్‌లో 305, సిర్పూర్(టి)లో 294 ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఇందులో 92 సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలుగా గుర్తించామన్నారు. ఇప్పటికే పూర్తి ఏర్పాట్లు చేశామని తెలిపారు. ఎన్నికల కౌంటింగ్ కేంద్రాన్ని ఆసిఫాబాద్‌లోని సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో ఏర్పాటు చేసినట్లు తెలిపారు. డిసెంబర్ 3న కౌంటింగ్ ఉంటుందన్నారు. ఎస్పీ సురేశ్ కుమార్ మాట్లాడుతూ ఎన్నికలకు పూర్తి భద్రతా ఏర్పాట్లు చేశామన్నారు. ఇప్పటి వరకు జిల్లా వ్యాప్తంగా రూ.2.24 కోట్ల నగదును సీజ్ చేసినట్లు చెప్పారు. 1926 లీటర్ల మద్యం పట్టుకున్నామని, దీని విలువ రూ. 10.10 లక్షలు ఉంటుందన్నారు. 300 సెల్‌ఫోన్లు సీజ్ చేసినట్లు తెలిపారు. 571 కేసుల్లో 3545 మందిని బైండోవర్ చేశామన్నారు. ఇక అన్ని ప్రాంతాల్లో కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేశామని, కేంద్ర బలగాలు కూడా అందుబాటులో ఉన్నాయని చెప్పారు.

# ఈవీఎంల పంపిణీ పకడ్బందీగా నిర్వహించాలి

- మంచిర్యాల కలెక్టర్ బదావత్ సంతోష్

గర్మిళ్ల, నవంబరు 28: చెన్నూరు, బెల్లంపల్లి, మంచిర్యాల నియోజకవర్గాలకు జరుగనున్న పోలింగ్ సందర్భంగా ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాల పంపిణీ ప్రక్రియ పకడ్బందీగా నిర్వహించాలని మంచిర్యాల కలెక్టర్ బదావత్ సంతోష్ అన్నారు. మంచిర్యాల పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మంగళవారం ఏర్పాటు చేసిన ఈవీఎంల పంపిణీ కేంద్ర ఏర్పాట్లను మంచిర్యాల రిటర్నింగ్ అధికారి, ఆర్డీ రాములుతో కలిసి పర్యవేక్షించారు. కలెక్టర్ మాట్లాడుతూ పోలింగ్ కేంద్రాలకు చేరుకోవడానికి విధులు నిర్వహిస్తున్న సిబ్బందికి బస్సులను ఏర్పాటు చేసినట్లు తెలిపారు.


ఈవీఎంల పంపిణీ కేంద్రాన్ని పరిశీలిస్తున్న కలెక్టర్ బదావత్ సంతోష్

### సరిహద్దుల్లో డ్రోన్... పోలింగ్ కేంద్రాల్లో సీసీ కెమెరాలు

కోటపల్లి, నవంబర్ 28: అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో ఎన్నికల కమిషన్ ప్రశాంత ఎన్నికల నిర్వహణకు పకడ్బందీ చర్యలు తీసుకుంటున్నది. కోటపల్లి మండలం మహారాష్ట్రకు సరిహద్దుగా ఉండగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా ఉండేందుకు పకడ్బందీ భద్రతా చర్యలను తీసుకుంటున్నారు. తెలంగాణ-మహారాష్ట్ర సరిహద్దుల వెంట డ్రోన్ పెట్రోలింగ్ యూనిట్‌ను ఏర్పాటు చేశారు. వేమనపల్లి మండలంలోని కల్లంపల్లి నుండి కోటపల్లి మండలంలోని అర్జునగుట్ట వరకు ఈ డ్రోన్ ద్వారా పెట్రోలింగ్ నిర్వహిస్తూ అణువణువు గాలిస్తున్నారు. అలాగే పోలింగ్ కేంద్రాల వద్ద ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా ఉండేందుకు గట్టి పోలీస్ బందోబస్తుతో పాటు ప్రతి పోలింగ్ కేంద్రం బయట, లోపల సీసీ కెమెరాలను ఏర్పాటు చేసి రికార్డు చేస్తున్నారు.


పట్టుబడ్డ నగదు

## రూ. 55 లక్షలు పట్టివేత

హాజీపూర్, నవంబర్ 28 : మండల కేంద్రంలో రూ.55 లక్షల నగదును సోమవారం రాత్రి పట్టుకున్నట్లు ఎఫ్ఎస్టీ టీం అధికారి రాజన్న తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం మండలం కేంద్రంలోని కిసాన్‌మోర్చా జిల్లా అధ్యక్షుడు మాధవరపు వెంకట రమణారావు ఇంట్లో నగదు ఉన్నట్లు హాజీపూర్ ఎస్ఐకి నమ్మదగిన సమాచారం రాగా, ఈ విషయాన్ని ఎఫ్ఎస్టీ టీంకు సమాచారం అందించారన్నారు. ఈ సమాచారంతో ఇన్‌కంట్యాక్స్ అధికారులు, స్థానిక పోలీసులతో కలిసి మాధవరపు వెంకట రమణారావు ఇంట్లో తనిఖీలు చేపట్టినట్లు తెలిపారు. ఈ తనిఖీల్లో రూ. 55 లక్షలు లభ్యమైనట్లు తెలిపారు. తనిఖీల్లో పట్టుబడిన నగదును స్వాధీనం చేసుకొని సీజ్ చేసి కేసు నమోదు చేసినట్లు ఎఫ్ఎస్టీ టీం అధికారులు తెలిపారు.

## రైతుల ఖాతాల్లోకి ధాన్యం డబ్బులు

మంచిర్యాల అర్బన్, నవంబర్ 28: జిల్లాలో 2023-24 వానకాలం వరి ధాన్యం కొనుగోళ్లు ప్రారంభమయ్యాయి. అంతే వేగంగా రైతుల ఖాతాల్లో ప్రభుత్వం డబ్బులను జమ చేస్తున్నది. జిల్లా వ్యాప్తంగా 185 మంది రైతుల వద్ద 1,547.560 మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేయగా, 24 మంది రైతులకు సంబంధించి 290.640 మెట్రిక్ టన్నుల ధాన్యం వివరాలు ఆన్‌లైన్ చేయగా ప్రభుత్వం మంగళ వారం రూ. 47 లక్షలను రైతుల అకౌంట్లలో జమ చేసింది. అదనపు కలెక్టర్ మోతీలాల్, సివిల్ సప్లయ్ డీఎం గోపాల్ సాయంత్రం కొంత మంది రైతులకు డబ్బులు వారి అకౌంట్లలో జమైన కాపీని అదనపు కలెక్టర్ ఛాంబర్‌లో అందజేశారు. ఈ కార్యక్రమంలో సివిల్ సప్లయ్ సిబ్బంది మహిపాల్ సింగ్, రామస్వామి, కొనుగోలు కేంద్రాల నిర్వాహకులు రాజబాబు, వినయ్, రైతులు తదితరులు పాల్గొన్నారు.


రైతుకు ధాన్యం డబ్బుల కాపీని అందజేస్తున్న అదనపు కలెక్టర్ మోతీలాల్, సివిల్ సప్లయ్ డీఎం గోపాల్

## 'గూడెం' ఆదాయం రూ. 34.40 లక్షలు

దండేపల్లి, నవంబర్ 28: మండలంలోని గూడెం శ్రీ సత్యనారాయణస్వామి ఆలయానికి కార్తీక పౌర్ణమి జాతర ద్వారా వచ్చిన ఆదాయాన్ని మంగళవారం లెక్కించారు. హుండీ ఆదాయం 14,35,296, వ్రతాల ద్వారా రూ.11,35,300 లడ్డూ, పులిహోర ద్వారా రూ.5,67,565, స్పెషల్ దర్శనాల ద్వారా రూ.2,33,250, వివిధ రశీదుల ద్వారా రూ.6,532, అన్నదానం రశీదుల ద్వారా రూ. 62,800 ఆదాయం వచ్చింది. మొత్తం ఆదాయం రూ.34,40,743 సమకూరింది. మిశ్రమ బంగారం 9.500 గ్రాములు, మిశ్రమ వెండి 650 గ్రాములు వచ్చింది. ఈ కార్యక్రమంలో దేవాదాయ, ధర్మదాయ శాఖ నిర్మల్ డివిజన్ ఇన్‌స్పెక్టర్ రంగు రవికిషన్‌గౌడ్, ఆలయ ఈవో సంకటాల శ్రీనివాస్, రెనవేషన్ కమిటీ సభ్యులు, శ్రీసత్యనారాయణ సేవా సమితి సభ్యులు, సీనియర్, జూనియర్ అసిస్టెంట్లు, తదితరులు పాల్గొన్నారు.

## అథ్లెటిక్స్ ఎంపిక పోటీలు

ఆసిఫాబాద్ అంబేద్కర్‌చౌక్, నవంబర్ 28: జిల్లా కేంద్రంలోని గిరిజన ఆదర్శ బాలికల పాఠశాలలో అండర్ 14,17 బాలికల అథ్లెటిక్ ఎంపిక పోటీలను నిర్వహించినట్లు పాఠశాలల క్రీడా సమాఖ్య సెక్రటరీ పీ. సాంబశివ రావు తెలిపారు. ఈ పోటీల్లో మొత్తం ఉమ్మడి అదిలాబాద్ జిల్లా నుంచి 120 మంది విద్యార్థులు పోటీ పడినట్లు తెలిపారు. దీనికి ముఖ్య అతిథిగా హాజరైన ఏసీఎంవో ఉద్ధవ్ జెండా ఊపి పోటీలను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో టీడబ్ల్యూ స్పోర్ట్స్ ఆఫీసర్ బండ మీనారెడ్డి, జీసీడీవో శకుంతల, క్రీడా పాఠశాల ప్రధానోపాధ్యాయుడు కృష్ణారావు, పేటా టీఎస్ ప్రధాన కార్యదర్శి అత్రం కృష్ణమూర్తి, అథ్లెటిక్ అసోసియేషన్ ట్రెజరర్ గుండం లక్ష్మణ్, అథ్లెటిక్స్ శిక్షకుడు విద్యాసాగర్, హ్యాండ్ బాల్ శిక్షకుడు అరవింద్ , వ్యాయామ ఉపాధ్యాయులు డాక్టర్ మల్లేశ్, ధనలక్ష్మి, అనిల్, స్వప్న, లక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా స్థాయి కబడ్డీ పోటీలు

ఆసిఫాబాద్ అంబేద్కర్‌చౌక్, నవంబర్ 28: ఆసిఫాబాద్ జిల్లా కబడ్డీ అసోసియేషన్ ఆధ్వర్యంలో మంగళవారం ఆసిఫాబాద్ లోని గిరిజన ఆదర్శ క్రీడా పాఠశాల ప్రాంగణంలో జిల్లా స్థాయి మహిళా కబడ్డీ ఎంపిక పోటీలు నిర్వహించినట్లు ప్రధాన కార్యదర్శి ధర్మరావు తెలిపారు. ఈ ఎంపిక పోటీల్లో ఎంపికైన క్రీడాకారులు ఏ సోంబాయి,అంచల్,సాత్విక, కల్యాణి నాగేశ్వరి శిరీష, దేవిక, వినూతన, సరోజ, గంగాదేవి, రేఖ, శిరీషా వచ్చే నెల 4, 5,6వ తేదీల్లో నిజామాబాద్ జిల్లాలోని బుసాపూర్ లో జరిగే 70వ రాష్ట్రస్థాయి సీనియర్ ఇంటర్ డిస్ట్రిక్ట్ మహిళా కబడ్డీ పోటీల్లో ఆసిఫాబాద్ జిల్లా తరఫున ప్రాతినిథ్యం వహిస్తారని ఆయన తెలిపారు. ఏసీఎంవో ఉద్ధవ్, జీసీడీవో శకుంతల, ఎస్జీఎఫ్ జిల్లా కార్యదర్శి సాంబశివరావు, ఐటీడీఏ జిల్లా క్రీడల అధికారి మీనారెడ్డి, కబడ్డీ జాతీయ స్థాయి రెఫరీ పీడీ మధుసూదన్, స్థానిక క్రీడా పాఠశాల హెచ్‌ఎం కృష్ణారావు, పేటా టీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి కృష్ణమూర్తి, హరిక, తదితరులున్నారు.